ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

గురువారం 06, జూలై 2023

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## అమ్మ వారి బోనాలకు అన్ని ఏర్పాట్లు: ఎమ్మెల్యే కాలేరు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 6:** ఈ నెల 16 నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న బోనాల జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఇయ్యాల గోల్నాక డివిజన్ శాంతి నగర్ లోని పోచమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మ వారికి పూజలు చేశారు.


ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులతో కలసి ఆయన ఆలయంలో బోనాల పండుగ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. పండుగ సందర్భంగా ఆలమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.



శాంతినగర్ పోచమ్మ అలయం వద్ద బోనాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



మా మీద విషం చిమ్ముతున్నారు... ఈటల కీలక కామెంట్స్ 2



బీజేపీలో రాజగోపాల్‌రెడ్డికి కీలక పదవి.. రఘునందన్ పరిస్థితేంది..? 2



తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా.. జస్టిస్ అలోక్ అరదే..! 2



నల్లకుంట కళావతి గల్లీలో మంచి నీటి పైప్ లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

## ఓ వైపు మార్నింగ్ వాక్‌తో సమస్యల ఆరా..

# మరో వైపు అభివృద్ధి..

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 6:** ఓ వైపు మార్నింగ్ వాక్ చేస్తూ సమస్య పట్ల ఆరా తీస్తూ.. మరో వైపు అభివృద్ధి పనుల ప్రారంభించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్...వివరాల్లోకి వెళితే ..నల్లకుంట డివిజన్ కళావతి గల్లీలో రూ.13 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా వేయనున్న మంచి నీటి పైప్ లైన్ల పనులకు లోకల్ కార్పొరేటర్ వై.అమృత గారితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని చోట్ల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కొత్త మంచినీటి పైపులైన్ పనులతో పాటు డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, పార్కుల సుందరీకరణ వంటి అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

**నల్లకుంటలో మార్నింగ్ వాక్..**

నల్లకుంట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఇయ్యాల

### నల్లకుంటలో రూ.13 లక్షలతో మంచినీటి పైప్ లైన్ల పనులు ప్రారంభం



శంకర్ మఠ్ వెజిటెబుల్ మార్కెట్ వద్ద సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు

శంకర్ మట్ వెజిటేబుల్ మార్కెట్ తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. కొత్తగా సీసీ రోడ్డు, డ్రైనేజీ లైన్ తదితర

ఈ కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



గోల్నాక జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

## అందరివాడు బాబు జగ్జీవన్ రామ్

### - ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 6:**

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అందరి వాడని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఇయ్యాల బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా గోల్నాక క్రాస్ రోడ్డులోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ గారు గొప్ప స్వాతంత్ర్య సమరయోధులని, అతి చిన్న వయసులోనే భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రిగా పనిచేసిన మేధావి అని కొనియాడారు. భారత రాజ్యాంగంలో సామాజిక న్యాయం పొందుపరచడంలో బాబు జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.



న్యూ ప్రేమ్ నగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

## మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు

### - కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 6:**

అంబర్ పేట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో స్థానికులను వేదిస్తున్న మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని లోకల్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఇయ్యాల న్యూ ప్రేమ్ నగర్ లో ఆయన పర్యటించారు. బస్తీ ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్కడ నెలకొని ఉన్న డ్రైనేజ్ సమస్యని పరిశీలించారు. వెంటనే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అవసరమైతే కొత్త డ్రైనేజ్ పైప్ లైన్ వేస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ వాసులు చంద్రం, నర్సింగ్, మల్లేశ్, జ్యోతి, గంగా, లక్ష్మి, తీరత్ సింగ్, రన్వీర్ సింగ్, జగత్ సింగ్, సురేష్, శివ, సంతోష్ చారి తదితరులు ఉన్నారు.


## బీఆర్ఎస్‌తో అస్సలు పొత్తే లేదు..

# ఇక పోరాటమే : జి.కిషన్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 6:** వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ తో పొత్తులు లేవని.. తెలంగాణ రాష్ట్రంలో నయా నిజాం తరహా, కుటుంబ పాలన కొనసాగుతోందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో కుటుంబ పాలన, అవినీతిపై బీజేపీ పోరాటం చేస్తోందన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటాల తర్వాత ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయ్యిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో పాతరేస్తామన్నారు. అన్ని రంగాల్లోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఇచ్చిన హామీల నుంచి నైతికంగా రాజకీయాలు చేయడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు తెలంగాణ ప్రజలు ఇప్పటికే కంకణం కట్టుకున్నారని చెప్పారు. ప్రధాని మోదీ నేతృత్వంలో కేసీఆర్ కుటుంబాన్ని ఫాంహౌజ్ కు పరిమితం చేస్తామన్నారు. జులై 9వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరంగల్ కు వస్తున్న సందర్భంగా కిషన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించే బహిరంగ సభలో మోదీ పాల్గొంటారని చెప్పారు. రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్ కు భూమిపూజ చేస్తారని తెలిపారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారు. దళితులకు వెన్నుపోటు పొడిచి.. ముఖ్యమంత్రి సీటులో కూర్చొని.. మొదటి రోజు నుంచే మోసం చేస్తున్నారు.



బయ్యారంలో స్టీలు ఫ్యాక్టరీ పెడుతామని 2018లో చెప్పి.. ఇప్పటి వరకూ దానిపై స్పష్టత లేదు. నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి చేయలేదు. ప్రతి మండలానికి ఒక ఆస్పత్రి కడుతానని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రిని నిర్మిస్తామని చెప్పి.. అమలు చేయలేదు. ప్రతి జిల్లాకు ఒక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, హైదరాబాద్ నలుదిక్కులా నిమ్స్ తరహాలాంటి ఆస్పత్రులు కడుతామని చెప్పి.. అమలు చేయలేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తాని చెప్పి.. చేయలేదు. 40 లక్షలమంది విద్యార్థులకు కేజీ టు పీజీ విద్యనందిస్తామన్నారు. గిరిజన బంధు ఎక్కడపోయింది..? దళితబంధు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారు. బీఆర్ఎస్ శాసనసభ్యులు కమీషన్లు తీసుకోవడానికి పరిమితమైంది. ఈ విషయాన్ని స్వయంగా సీఎం కేసీఆరే చెప్పారు అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.




## కేటీఆర్ పుట్టినరోజు..ఘనంగా క్రీడా వేడుకలు

### శాట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:** తెలంగాణ అభివృద్ధికి, హైదరాబాద్ నగర ఖ్యాతి కి నిరంతర కృషి చేస్తున్న యూత్ ఐకాన్ 'కేటీఆర్' పుట్టిన రోజు సందర్భంగా క్రీడా వేడుకల్ని ఘనంగా నిర్వహించడానికి క్రీడా సంఘాలు ముందుకు రావడం హర్షనీయమని స్పోర్ట్స్ అథారిటి ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. ఇయ్యాల తెలంగాణ సైక్లింగ్, రోలర్ స్కేటింగ్, రెజ్లింగ్ అసోసియేషన్‌ల రాష్ట్ర ప్రతినిధులు ఎల్‌బి స్టేడియంలో సాట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ కార్యాలయంలో సమావేశమై మంత్రి కేటీఆర్ గారి పుట్టిన రోజు క్రీడా వేడుకల్ని నిర్వహించడానికి సహకరించాలని ఛైర్మన్‌కు విన్నపం చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ క్రీడా ప్రేమికుడ్కెన 'యూత్ ఐకాన్' మంత్రి కేటీఆర్ గారి జన్మదినం సందర్భంగా క్రీడా వేడుకల్ని నిర్వహించాలన్న ప్రతిపాదన పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని, సంఘాల ఆధ్వర్యంలో జరిగే క్రీడల్ని ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార



సంస్థ (సాట్స్) ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఈ క్రీడా వేడుకల్ని నిర్వహించడానికి తమ వంతు సహకారం అందజేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. మల్లారెడ్డి, దత్తాత్రేయ, తెలంగాణ ఆమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అమ్‌జాబీన్ ఓమర్ (జాఫర్‌భాయి), కె.నర్సింగ్‌రావ్, రోలర్ స్కేటింగ్, అసోసి యేషన్ ప్రతినిధులు,కుషాల్‌రాయ్ మహేందర్, ధర్మేందర్‌సింగ్‌లు పాల్గొన్నారు.



## కిషన్ రెడ్డిని సన్మానించిన ఆ పార్టీ నేత డాక్టర్ గౌతం రావు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 6:**

తెలంగాణ బీజేపీ బాస్‌గా నియమితులైన సందర్భంగా కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డిని ఇయ్యాల బర్కత్ పుర పార్టీ ఆఫీసులో ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతం రావు శాలువాతో ఘనంగా సన్మానించారు. స్థానిక బీజేపీ నాయకులు ఉన్నారు.

### ఉస్మానియా ఆసుపత్రిలో
## ట్రాన్స్ జెండర్స్ కోసం ప్రత్యేక క్లినిక్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:** ట్రాన్స్ జెండర్స్ కు పత్యేక వైద్య సేవలు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్స్ కోసం ప్రత్యేకంగా ఒక క్లినిక్ ను ప్రారంభించింది. ఈ క్లినిక్ నిన్నటి నుంచి అందుబాటులోకి వచ్చింది. సెన్సిటైజేషన్ శిక్షణ పొందిన వైద్యులు వీరికి అనేక రకాల చికిత్సలను ఈ క్లినిక్ లో అందించనున్నారు. ప్రస్తుతానికి కేవలం బుధవారం మాత్రమే ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు క్లినిక్ ఉంటుంది. రద్దీని బట్టి రాబోయే రోజుల్లో రోజుల సంఖ్యను పెంచనున్నారు. మరోవైపు తమకు ప్రత్యేక క్లినిక్ ను ఏర్పాటు చేయడంపై ట్రాన్స్ జెండర్లు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వానికి వారు ధన్యవాదాలు తెలియజేశారు.




# మా మీద విషం చిమ్ముతున్నారు...

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:** తమపై కొందరు వ్యక్తులు, మీడియా సంస్థలు విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. ఇటీవల ఈటలను బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. 8వ తేదీన జరగనున్న బీజేపీ విజయసంకల్ప సభ ఏర్పాట్లను ఈటల గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఈటల పలు విషయాలను పంచుకున్నారు. బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడానికి ప్రధాని మోడీ వస్తున్నారన్నారు. ఎన్నో ఏళ్ల కల అయిన వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు భూమిపూజ చేస్తారని చెప్పుకొచ్చారు.బీజేపీకి వరంగల్ బలమైన కేంద్రంగా ఉందన్న ఈటల.. మొదటి సారి ప్రధాని వస్తున్న సందర్భంగా ఘనస్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. బీజేపీ శ్రేణులు మొత్తం ప్రధాని సభ పోల్ విజయం కోసం పనిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. కొందరు బీజేపీ పై విషం కక్కే ప్రయత్నం, కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. తాము తక్కువ మాట్లాడి, ఎక్కువ పని చేస్తామని ఈటల ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. తెలంగాణ గడ్డ మీద 2019 నుంచి బీజేపీ విజయ పరంపర కొనసాగుతోందన్న ఈటల.. దుబ్బాక, హుజురాబాద్, గ్రేటర్ హైదరాబాద్, గ్రేటర్ వరంగల్, టీచర్ ఎమ్మెల్సీలను గెలుచుకున్నామన్నారు.నైతికంగా మునుగోడులో తామే విజయం సాధించామని ఈటల చెప్పుకొచ్చారు. కేసిఆర్ కుటుంబ పాలనను ఒదిలే ప్రసక్తే లేదన్న ఈటల చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని తేల్చి చెప్పారు. ఎవరికి ఓటు వేయాలో ప్రజలకు తెలుసన్న ఈటల రాజేందర్.. చాప కింద నీరులా మేము




పని చేసుకుంటున్నామన్నారు. కుట్రలను, కావాలని సృష్టించే ఆరోపణలను తెలంగాణ ప్రజలు నమ్మరని ఈటల స్పష్టం చేశారు. కేంద్రం ధాన్యం కొనుగోలు కోసం డబ్బులు ఇచ్చినా రాష్ట్రం రైతులకు ఇచ్చే పరిస్తితి లేదని విమర్శించారు. ప్రజల కష్టాలు తీర్చే సత్తా బీజేపీకి మాత్రమే ఉందని, బీజేపీ నేతలు కలిసికట్టుగా ఉన్నారున్నారు.

### అన్ని ఆధారాలు బయటపెడతాం: రేవంత్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, పార్టీ నేతలు కోదండ రెడ్డి , సంపత్ ఇతర నేతలు ఇయ్యాల హైదరాబాద్ గాంధీ భవన్‌లో భూమి డిక్లరేషన్ విడుదల



చేశారు. ధరణిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ధరణికి సంబంధించి టెర్రాసిస్ కంపెనీ మాత్రమే కనిపిస్తోందని అన్నారు. దీని వెనక పెద్ద మాఫియా దాగుందని చెప్పారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను సీరియల్‌గా బయటపెడతామని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆస్తులు, వ్యక్తిగత వివరాలు విదేశీయుల చేతుల్లోకి వెళుతున్నాయని ఆరోపించారు.

ఇందులో బ్రిటిష్ ఐల్యాండ్‌కు సంబంధించిన పెట్టుబడులు ఉన్నాయని చెప్పారు. ధరణి మొత్తం యువరాజు మిత్రుడు గాదె శ్రీధర్ రాజు చేతుల్లో ఉందని ఆరోపించారు. ధరణిని అడ్డుపెట్టుకుని దారిదోపిడీ దొంగలకంటే భయంకరమైన దోపిడీ చేస్తున్నారని అన్నారు. లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు మాయం అవుతున్నాయని చెప్పారు. ఆ వివరాలు అన్నీ తమ దగ్గర ఉన్నాయని తెలిపారు.
ప్రజల వివరాలు విదేశీయుల గుప్పిట్లో ఉన్నాయని అన్నారు. గజ్వేల్ లో 1,500 ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం చట్టవిరుద్ధంగా లాక్కుందని తెలిపారు. అమూల్ డెయిరీకి వందల ఎకరాల కట్టబెట్టారని చెప్పారు. మంత్రి గంగుల కమలాకర్ కు భూములు కేటాయించారని ఆరోపించారు.

### డేటు మారింది.. ఈ నెల 14న...
## చంద్రయాన్-3 ప్రయోగం


**ఇయ్యాల్టి న్యూస్, శ్రీహరి కోట, జూలై 6:** చంద్రయాన్-3 స్పేస్‌క్రాఫ్ట్‌ను ఈనెల 14వ తేదీన ప్రయోగించనున్నారు. శ్రీహరికోటలో సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ లాంచింగ్ ప్యాడ్ నుంచి మధ్యాహ్నం 2.35 నిమిషాలకు రాకెట్ నింగిలోకి ఎగరనున్నది. ఈ



విషయాన్ని ఇవాళ ఇస్రో వర్గాలు వెల్లడించాయి. వాస్తవానికి చంద్రయాన్3 మిషన్‌ను ఈనెల 13వ తేదీన ప్రయోగించనున్నట్లు ఇటీవల ఇస్రో చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఒక రోజు తేడాతో ఈ ప్రయోగాన్ని చేపట నున్నారు. ఇవాళ ఉదయం ల్యాంచింగ్ ప్యాడ్ వద్దకు రాకెట్ చేరుకున్నది. ఆ ప్రయోగం కోసం పనులు వేగవంతం చేశారు. చంద్రయాన్ పేలోడ్ ఉన్న క్యాప్సూల్‌ను .. జీఎస్ఎల్వీ రాకెట్‌తో రెండు రోజుల క్రితమే అనుసంధానం చేశారు. సతీశ్ ధావన్ సెంటర్ వద్ద ఎల్వీఎం-3తో చంద్రయాన్ క్యాప్సూల్‌ను జత చేసినట్లు ఇస్రో తెలిపింది. దీంతో దాదాపు చంద్రయాన్-3 కీలక పనులన్నీ ముగిశాయి.చంద్రయాన్-3 స్పేస్‌క్రాఫ్ట్ సుమారు 3900 కేజీల బరువు ఉంటుంది. తొలుత యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో పేలోడ్ క్యాప్సూల్ తయారు చేశారు. ఆ తర్వాత దాన్ని ప్రత్యేక వాహనంలో సతీశ్ ధావన్ సెంటర్‌కు తరలించారు. అక్కడ రాకెట్‌తో పేలోడ్‌ను అనుసంధానం చేశారు. అన్నీ అనుకూలిస్తే 13వ తేదీన.. లేదంటే 19వ తేదీలోగా చంద్రయాన్3ని ప్రయోగించనున్నట్లు ఇటీవల ఇస్రో చైర్మెన్ సోమనాథ్ పేర్కొన్న విషయం తెలిసిందే.

### పట్నంల పాములు..
## వర్షంలో చూసుకుని వెళ్లండి..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:** మొన్నటి దాకా నగరం ఎండలతో విలవిలాడింది. ఇప్పుడిప్పుడే వర్షాలు పలకరిస్తున్నాయ్. వర్షం పడగానే రోడ్లపైకి పాములు రావడం సహజమే. అయితే ఎప్పుడూ లేనంతగా హైదరా బాద్ రోడ్లపైకి పాములు వస్తున్నాయట. జాగ్రత్తగా ఉండమని అధికారులు సూచిస్తున్నారు.చినుకు పడగానే ఓ వైపు మ్యాన్ హెూల్స్, విద్యుత్ స్తంభాలు, వైర్లతో జాగ్రత్తగా ఉండాలని ప్రజలు భయపడుతుంటే మరోవైపు ఎప్పుడూ లేనంతగా పాములు రోడ్లపైకి వస్తున్నాయి. హైదరాబాద్‌లో గత నాలుగు రోజుల్లో వివిధ జాతులకు



చెందిన 250 పాములను అటవీ అధికారులు పట్టుకున్నారని తెలుస్తోంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.భారీ వర్షాలకు చెత్త, నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతాల్లో నివాసం ఉండే పాములు వర్షాలకు బయటకు వస్తున్నట్లు తెలుస్తోంది.

### బీజేపీలో రాజగోపాల్‌రెడ్డికి కీలక పదవి..
## రఘునందన్ పరిస్థితేంది..?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:** కర్ణాటక ఎన్నికల్లో ఓటమి తర్వాత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు బీజేపీకి అత్యంత కీలకంగా మారాయి. రానున్న శాసనసభ ఎన్నికలు, 2024లో జరగనున్న లోక్‌సభ





ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణకు చెందిన ప్రముఖ నేత, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డిని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమించింది బీజేపీ అధిష్ఠానం. రాజగోపాల్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలోని మునుగోడు అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొంది ఎమ్మెల్యే అయ్యారు కానీ లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు.

కర్ణాటక ఎన్నికల్లో ఓటమి తర్వాత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు బీజేపీకి అత్యంత కీలకంగా మారాయి. ఈ ఏడాది ఆఖరులోగా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.రాష్ట్రంలో పార్టీ విస్తరణ ప్రచారంలో నిమగ్నమైన బీజేపీ హైకమాండ్ తెలంగాణా కొత్త పార్టీ చీఫ్‌గా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డిని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా మాజీ మంత్రి ఈటెల రాజేందర్‌ని ప్రకటించింది. పార్టీలో ఉన్న అసంతృప్తిని తగ్గించేందుకే బీజేపీ ఈ మార్పులు చేసింది. ఈ క్రమంలోనే పదవుల అంశంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీలో మీడియాతో రఘునందన్ మాట్లాడుతూ.. పదేళ్ల నుంచి పార్టీ కోసం పని చేస్తున్నానని, తానెందుకు అధ్యక్ష పదవికి అర్హుడిని కానని అన్నారు.

### నా డబ్బు అంతా అమెరికాల ఉంది..
## అదంతా తెచ్చి...? కేఏ పాల్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:** తెలంగాణలో తాను అధికారంలోకి రాగానే అందరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తానని ప్రజాశాంతి పార్టీ




అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. తన డబ్బు అంతా అమెరికాలో ఉందని, ఆ డబ్బంతా తీసుకువచ్చి ఇక్కడ అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఇయ్యాల కేఏ పాల్ మీడియాతో మాట్లాడుతూ%"% తెలంగాణలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించకుండా ఉండడానికి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కలిసి ఇక్కడ మానవ హక్కులు కమిషన్ ఛైర్మన్ లేకుండా చేశారని అన్నారు. దాదాపు ఆరు నెలలుగా మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఖాళీగా ఉందని చెప్పారు. వారం రోజుల్లో మానవ హక్కుల కమిషన్, ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ ను నియమించాలని డిమాండ్ చేశారు.మీడియా సమావేశంలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్ కు ఫోన్ చేశారు కేఏ పాల్. " మీరు మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా ఉండండి.. మీ పేరును నేను రికమెండ్ చేస్తాను.
మీరు మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ గా ఉంటారా? " అని లైవ్ లో జస్టిస్ చంద్ర కుమార్ ను అడిగారు కేఏ పాల్. ఆ తర్వాత ఫోను కట్ చేశారు.



### ఆదివాసీల చిరకాల కోరికను నేరవేర్చింది
## సీఎం కేసీఆరే : మంత్రి కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, రాజన్న సిరిసిల్ల, జూలై 6:** ఎన్నో ఏండ్లుగా పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న గిరిజనులు, ఆదివాసీలకు భూముల పట్టాలు అందించి, వారి చిరకాల కోరికను నెరవేర్చింది ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపంలో 1650 మంది లబ్ధిదారులకు పోడు పట్టాలను మంత్రి కేటీఆర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఒక లక్షా 51 వేల మందికి ఏకకాలంలో 44.6 లక్షల ఎకరాలపై యాజమాన్య హక్కు పట్టాలు అందించామని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఈ స్థాయిలో ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో అటవీ భూమిపై హక్కులు అందించలేదన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేడు 1614 మంది గిరిజనులకు 2858 ఎకరాలపై యాజమాన్య హక్కు పట్టాలు అందించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో భూ హద్దుల విషయంలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా పకడ్బందీగా అటవీ యాజమాన్య హక్కులు అందిస్తున్నామని స్పష్టం చేశారు.

### తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా..
## జస్టిస్ అలోక్ అరదే..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:** ప్రస్తుత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌కు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి కల్పిస్తూ కొలీజియం సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర హైకోర్టుకు కొత్త సీజేను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణకు జస్టిస్ అలోక్ అరదే పేరును కొలిజీయం సిఫార్సు చేసింది. మధ్యప్రదేశ్‌కు చెందిన జస్టిస్ అలోక్ అరదే.. 2009లో అక్కడి హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు. 2018 నవంబర్ నుంచి కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా కొనసాగుతున్నారు.ప్రస్తుతం తెలంగాణ, కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా కొనసాగుతున్న జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎస్ వెంకటనారాయణ భట్టిని సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పిస్తూ కొలీజియం నిన్న సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే.



### మరో 14,565 ఇంజినీరింగ్ సీట్లు... సర్కార్ గ్రీన్‌సిగ్నల్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 6:** తెలంగాణ రాష్ట్రంలో మరో 14,565 ఇంజినీరింగ్‌లో సీట్లకు కేసీఆర్ సర్కార్ అనుమతి ఇచ్చింది. కోర్ గ్రూపుల్లో ఎవరూ చేరకపోవడంతో సీట్లు వెనక్కి ఇచ్చి కంప్యూటర్ కోర్సుల్లో సీట్లను పెంచవల్సిందిగా కాలేజీలు అనుమతి కోరాయి. దీంతో కోర్ కోర్సుల స్థానంలో కంప్యూటర్ కోర్సుల్లో 6,930 సీట్లకు తాజాగా అనుమతి లభించింది. కొత్తగా మరో 7,635 ఇంజినీరింగ్ సీట్లకు కూడా రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.తాజాగా అనుమతించిన అదనపు సీట్లతో ప్రభుత్వంపై ఏటా రూ.27.39 కోట్ల భారం పడనుంది. ఇటీవల 86,106 ఇంజినీరింగ్ సీట్లకు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్రంలో మొత్తం ఇంజినీరింగ్ సీట్ల సంఖ్య 1,00,671 చేరింది. కాగా ఈనెల 8 వరకు మొదటి విడత వెబ్ ఆప్షన్లకు అవకాశం ఉంది.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## దలైలామాకు బర్త్ డే విషెస్..
# చెప్పిన ప్రధాని మోదీ


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:** దలైలామా 88వ జన్మదిన సందర్భంగా ప్రధామంత్రి నరేంద్రమోదీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. దలైలామా ఆరోగ్యంగా, ఎక్కువకాలం జీవించాలంటూ ట్విట్టర్‌లో పోస్ట్ చేశాడు. అలాగే ధర్మశాలలో ఉన్న ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వందలాది మంది అతని అనుచరులు తరలివచ్చారు. సుగ్లాఖంగ్ ఆలయానికి వేడుకలు జరిపుకునేందుకు దలైలామ రావడంతో కళాకారులు ఆయన సంప్రదాయ పద్ధతుల్లో స్వాగతం పలికారు. తన జన్మదిన వేడుకలపై కూడా దలైలామా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేను 88వ పుట్టిన రోజు జరుపుకుంటున్నాని.. కానీ నేను ఇప్పటికీ 50 సవంత్సారాల వయసున్న వ్యక్తిగా కనిపిస్తున్నానని నవ్వుతూ చెప్పారు.





## వీడు మామూలోడు కాదు.. విమానంలో వెళ్లి మరీ
# వాటినే లూటీ చేస్తాడు.. ట్విస్ట్ ఏంటో తెలిస్తే..

**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 6:** జీవితంలో ఏదో ఒక కళ ఉండాలంటారు.. అందుకే ఈ గురుడు.. చతుష్షష్టి కళల్లో ఒకటైన చోర కళను ఎంచుకున్నాడు. దొంగతనం చేయడం ఒక ఆర్ట్ అని భావించి.. ఎవ్వరూ ఎంచుకోని మార్గాన్ని ఎంచుకున్నాడు. దీనికోసం ఎక్కడో ఖమ్మం నుంచి సూటుబూటు వేసుకుని బయలు దేరుతాడు.. హైదరాబాద్ చేరుకుని విమానంలో కేరళ వెళ్తాడు.. అక్కడ ఆటోల్లో రెక్కి నిర్వహించి.. రాత్రి సమయాల్లో ఇళ్లలో గుట్టుగా పనికానిచ్చేస్తాడు.. కేరళ పోలీసులకు చిక్కిన ఈ హైటెక్ దొంగ స్టోరీ చదివితే.. మీరు కూడా షాకవుతారు.. ఖమ్మం జిల్లాకు చెందిన ఉమాశంకర్.. దొంగతనాల విషయంలో విభన్న మార్గాన్ని ఎంచుకున్నాడు.. ఖమ్మం నుంచి బయలుదేరి హైదరాబాద్ చేరుకుంటాడు.. ఆ తర్వాత విమానంలో వెళ్లి కేరళకు వెళ్తాడు. తిరువనంతపురం పట్టణంలో ఆటోలో తిరుగుతూ ఉదయం వేళ రెక్కి నిర్వహించి.. సాయంత్రం, రాత్రి వేళల్లో గూగుల్ మ్యాప్ సాయంతో తాళంవేసి ఉన్న ఇళ్లనే లక్ష్యంగా చేసుకొని చోరీలు చేస్తాడు. అయితే, ఈ దొంగలో మరో క్వాలిటీ కూడా ఉంది.. కేవలం బంగారు నగలను మాత్రమే చోరీ చేస్తాడని తిరువనంతపురం పోలీస్ కమిషనర్ సీహెచ్ నాగరాజు తెలిపారు.బంగారు నగలను ఖమ్మం తీసుకెళ్లి తాకట్టు పెట్టేవాడని.. వివరించారు. హై ప్రొఫైల్ దొంగ ఉమాశంకర్ మొదట మే నెలలో పద్మనాభస్వామి ఆలయం సందర్శనకు వచ్చి ప్రణాళిక రచించాడని.. ఆ తర్వాత జూన్‌లో పలు ఇళ్లల్లో దొంగతనాలు చేశాడని.. మళ్లీ చోరీ చేసేందుకు వచ్చి చిక్కాడని తెలిపారు. ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో హైటెక్ దొంగను పట్టుకున్నట్లు వెల్లడించారు.





## ఏనుగులతో సెల్ఫీ... ఎత్తి కుదేసింది...?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:** గత కొంతకాలంగా ఏనుగులు జనావాసాల్లోకి వచ్చి నానా విధ్వంసం చేస్తున్నాయి. పంటలు, ఆస్తులను ధ్వంసం చేస్తూ ప్రజలకు భారీ నష్టాన్ని మిగిలుస్తున్నాయి. అయితే, గ్రామాలు, పట్టణాల్లోకి వచ్చిన గజరాజులతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో చూపించే వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా ముగ్గురు స్నేహితులు ఏనుగులతో సెల్ఫీ దిగబోయి ప్రమాదంలోంచి తృటిలో బయటపడ్డారు. ఈ సంఘటన యూపీ రాష్ట్రంలోని లఖింపూర్ ఖేరీ జిల్లాలో జరిగింది. ఏనుగుల దగ్గర సెల్ఫీలు దిగడం కోసం ప్రయత్నించిన ముగ్గురు స్నేహితులకు దాదాపు మరణం అంచులదాకా వెళ్లివచ్చినంత పనైంది. మొత్తానికి వీడియో మాత్రం నెట్టింట వైరల్‌గా మారింది. వీడియోలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాల కోసం పరుగెత్తుతున్నట్లు చూపిస్తుంది. నెట్టింట చక్కర్లు కొడుతున్నఈ వీడియోలో ఏనుగుల గుంపుతో సెల్ఫీ దిగేందుకు వెళ్లిన ముగ్గురు వ్యక్తులకు ఏనుగులు చుక్కలు చూపించాయి. యువకుల చేష్టలతో ఒక్కసారిగా రెచ్చిపోయిన గజరాజుల మంద వారి వెంట పడి పరుగెత్తించింది.. దీంతో వారు ప్రాణాలు అర చేతిలో పట్టుకుని పారిపోయేందు ప్రయత్నించారు. ఈ క్రమంలో కింద పడుతూ లేస్తూ పరుగులు పెట్టారు. ముగ్గురిలో ఓ యువకుడు పాపం కింద పడిపోయాడు. కానీ మళ్లీ లేచి పరిగెత్తాడు. ముగ్గురు యువకులను ఏనుగుల మంద వెంబడించగా, అక్కడే ఉన్న ఓ యువకుడు ఈ ఘటనను తన సెల్‌ఫోన్ కెమెరాలో బంధించాడు.




## ఓ మహిళ దేశీ జుగాడ్..
# చూసిన జనం షాక్..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:** వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగిస్తూ రుతుపవనాలు అడుగు పెట్టాయి. వానలతో వనం పచ్చదనాన్ని సంతరించుకుని ప్రకృతి ప్రేమికులను పులకరింపజేస్తున్నాయి. ముఖ్యంగా ట్రిప్ ప్లాన్ చేస్తుంటే ఉన్ని బట్టలు ప్యాక్ చేయడం పెద్ద తలనొప్పి. మొదట.. అవి భారీగా ఉంటాయి. అదే సమయంలో దుస్తులు బ్యాగ్ మొత్తం స్థలాన్ని ఆక్రమిస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఓ మహిళ దేశీ ట్రిక్‌ని ఉపయోగించి చిన్న స్థలంలో ప్యాక్ చేసి చూపరులను సైతం ఉలిక్కిపడేలా చేసింది. మేడమ్.. నాసా వాళ్ళు మీకోసం దీపం పెట్టి వెతుకుతున్నారు అంటూ ఇప్పుడు నెటిజన్లు రకరకాల ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు.వైరల్ వీడియో క్లిప్‌లో ఒక మహిళ దుప్పటిని ఉతికిన తర్వాత ప్యాక్ చేస్తోంది. ఆమె బ్లాక్ కలర్ పాలిథిన్‌లో దుప్పటిని ఉంచినప్పుడు దాని పరిమాణం చాలా పెద్దదిగా కనిపించడం వీడియోలో చూడవచ్చు. అయితే ఆ తర్వాత ఈ మహిళ తన తెలివి తేటలకు పదుని పెట్టి దేశీ జుగాడ్ చేసింది. దీంతో దుప్పటి ప్యాకెట్ చాలా చిన్న సైజుకి కుదించుకుపోయింది. పాలిథిన్ నుండి గాలిని తొలగించడానికి మహిళ వాక్యూమ్ క్లీనర్‌ను ఉపయోగించడం వీడియోలో మీరు చూడవచ్చు. అప్పుడు తక్కువ సమయంలో ప్లాస్టిక్ బ్యాగ్ చాలా చిన్నదిగా మారుతుంది. అద్భుతమైన జుగాడ్ కదా అని అంటున్నారు.

## రోడ్డు పై రెచ్చిపోయిన
# యూట్యూబర్.. బైకర్‌ను ఢీ కొట్టి..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:** సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎవరు ఎందుకు ఫేమస్ అవుతున్నారో అర్ధంకావడం లేదు. యూట్యూబ్ లో ఒకొక్కరికి ఒకొక్క సొంత ఛానెల్స్ ఉన్నాయి. ఇప్పటికే చాలా



మంది యూట్యూబర్స్ గా చెప్పుకుంటూ తిరుగుతున్నారు. కొంతమంది నిజంగానే ఫేమస్ అవుతుంటే మరికొంతమంది మాత్రం మేమే ఫేమస్ అంటూ చెప్పుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఓ యూట్యూబర్ చేసిన పని నెటిజన్స్ కు ఆగ్రహం తెప్పిస్తుంది. కళ్ళు నెత్తికెక్కిన ఒక యూట్యూబర్ చేసిన పనికి ఓ వ్యక్తి ప్రాణాలు పోయుండేవి.. యూట్యూబ్‌లో వీడియోలు చేసి ఫేమ వాసన్ ఒకరు. టీటీఎఫ్ వాసన్ యూట్యూబ్ ద్వారా క్రేజ్ తెచ్చుకున్నాడు.ఇక ఈ యూట్యూబర్ సినిమాల్లోకి కూడా ఎంట్రీ ఇచ్చాడు. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కాదు గురూ.. ఏకంగా హీరోగానే మారిపోయాడు. మండల్ వీరన్ అనే సినిమాలో హీరోగా నటిస్తున్నాడు ఈ యూట్యూబర్. ఇదిలా ఈ ఘనుడు ఓ రోడ్డు పై రాష్ డ్రైవ్ చేసి ఓ బైకర్ ను డాష్ ఇచ్చాడు.
ఇందుకు సంబందించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.


## ఐస్‌లాండ్‌లో ఒక్కరోజే 1600 భూకంపాలు..
# అగ్నిపర్వతం విస్ఫోటనం జరిగే అవకాశం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:** యూరప్‌లోని ఐస్‌లాండ్‌ని వరుస భూకంపాలు వణికించాయి. రాజధాని రేక్‌జావిక్ పరిసర ప్రాంతాల్లో నిన్న ఒక్క



రోజే ఏకంగా 1600 సార్లు భూమి కంపించింది. ఈ విషయాన్ని ఆ దేశ వాతావరణ కార్యాలయం వెల్లడించింది. అగ్నిపర్వతం విస్ఫోటనం జరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.
కాగా, ఐస్‌లాండ్ దేశంలో నైరుతి కొనలో ఉన్న రేక్‌జానెస్ ద్వీపకల్పంలో గత రెండేళ్లలో రెండు విస్ఫోటనాలు సంభవించినట్లు పేర్కొంది. మొత్తం యూరప్ లోనే ఐస్‌లాండ్ దేశంలో అత్యంత చురుకైన అగ్ని పర్వతం ఉంది. ఉత్తర అట్లాంటిక్ ద్వీపం ఆర్కిటిక్ సర్కిల్ కు సరిహద్దుల్లో ఉంటుంది. ఇది యూరేషియన్, ఉత్తర అమెరికా టెక్టానిక్ ప్లేట్ వేరు చేసే ప్రాంతంలో ఈ అగ్నిపర్వతం ఉంది. ఇక్కడ 2021, 2022లో జరిగిన అగ్ని పర్వతం విస్ఫోటనాల్లో బయటకు వచ్చిన లావా దాదాపుగా ఫాగ్రాడల్స్‌ఫ్జాల్ పర్వతం వరకు వ్యాపించింది. ఇది రాజధాని రేక్‌జావిక్ నుండి 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. అప్పట్లో దీన్ని చూసేందుకు వేలాది మంది సందర్శకులు ఆ ప్రాంతానికి తరలివచ్చారు.

## ట్విట్టర్‌లోకి జుకర్ బర్గ్ రీ ఎంట్రీ..
# 11 ఏళ్ల తర్వాత తొలి పోస్ట్..




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:** మెటా సీఈవో, ఫేస్ బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్ బర్గ్ 11 ఏళ్ల తర్వాత ట్విట్టర్ లో అడుగుపెట్టారు. ఇయ్యాల ఉదయం ట్విట్టర్ లోకి లాగిన్ అయ్యాడు. ట్విట్టర్ కు పోటీగా మెటా డెవలప్ చేసిన థ్రెడ్ కు సంబంధించి పోస్ట్ చేశాడు. స్పైడర్ మేన్ దుస్తులు ధరించిన వ్యకి అదే దుస్తులు ధరించిన మరొక వ్యక్తిని చూపుతున్నట్టు ఉన్న చిత్రాన్ని షేర్ చేశాడు. ఇది 1967లో వచ్చిన స్పైడర్ మేన్ కార్టూన్ 'డబుల్ ఐడెంటిటీ' లోనిది. విలన్ హీరోగా కనిపించేందుకు ప్రయత్నించేలా ఆ చిత్రం ఉంది.
అయితే కేవలం కార్టూన్ ఫొటోను మాత్రమే మార్క్ షేర్ చేశారు. ఆయన ఎలాంటి కామెంట్ చేయకపోవడం గమనార్హం.

## మనీ బ్యాగ్ కాజేసిన మంకీ..
# రూ.లక్ష కొట్టేసిన కోతి ఆపై చెట్టెక్కి..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:** రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద బైక్‌కు వేలాడదీసిన బ్యాగ్‌ను గుంజుకున్న కోతి చెట్టుపైకెక్కి యజమానికి చుక్కలు చూపింది. బ్యాగ్‌లో ఏకంగా రూ. లక్ష



ఉండటంతో సదరు వ్యక్తికి చెమటలు పట్టాయి. యూపీలోని రాంపూర్‌లో ఈ ఘటన జరిగింది. ఓ విక్రయ ఒప్పందానికి సంబంధించి ఢిల్లీకి చెందిన షరఫత్ హుస్సేన్ షాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చాడు.
అక్కడ బైక్‌ను పార్క్ చేసి దానిపై క్యాష్ బ్యాగ్ ఉంచి పక్కనే ఉన్న బెంచ్‌పై కూర్చున్నాడు. ఈలోగా అక్కడకు చేరుకున్న కోతి బైక్‌పై ఉన్న బ్యాగ్‌ను తీసుకుని ఎంచక్కా ఉడాయించింది. తన డబ్బు పోయిందని హుసేన్ గ్రహించే లోగా కోతి అక్కడి నుంచి మాయమైంది. మనీ బ్యాగ్‌తో అదృశ్యమైన కోతి సమీపంలోని ఓ చెట్టుపై కూర్చుండటం హుసేన్ గమనించాడు.దీంతో అక్కడ గుమికూడిన జనం కోతి నుంచి బ్యాగ్‌ను లాగేందుకు ప్రయత్నించారు. కొద్దిసేపటి తర్వాత హుసేన్ తన డబ్బుతో పాటు బ్యాగ్‌ను కోతి నుంచి కాపాడుకోగలిగాడు. ఈ ప్రాంతంలో కోతుల బెడద అధికంగా ఉండటంతో కోతులను పట్టుకుని అడవిలో విడిచిపెట్టేందుకు చర్యలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు.



## టమాటా
# దొంగలొస్తున్నారు..
### మహిళా రైతు రూ.2.5 లక్షల విలువైన టమాటాల చోరీ..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:** దేశంలో టమాటా ధరలు ఎన్నడూ లేని విధంగా ఆకాశంలో విహరిస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో ఎప్పుడో సెంచరీ కొట్టేసిన టమాటా హైదరాబాద్ వంటి నగరాల్లో 150పైనే పలుకుతోంది. దీంతో టమాటాలవైపు చూసేందుకు భయపడుతున్న జనం ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు. టమాటా ధరలు ఒక్కసారిగా పెరగడంతో ఇదే మంచి సందు అనుకున్నారో, ఏమో కానీ, దొంగల దృష్టి ఇప్పుడు అటువైపు పడింది. కర్ణాటకలో ఓ రైతు రెండెకరాల్లో పండించిన టమాటాలను దొంగలు ఎంచక్కా కోసుకెళ్లిపోయారు. వాటి విలువ రూ. 2.5 లక్షల పైమాటేనని బాధిత మహిళా రైతు ధరణి వాపోయింది. పంటను కోసి బెంగళూరు మార్కెట్‌కు తరలించాలని అనుకున్నామని, అంతలోనే దొంగలు మొత్తం దోచుకుపోయారని పేర్కొంది. ప్రస్తుతం బెంగళూరులో కిలో టమాటా రూ. 120కిపైనే పలుకుతోంది. టమాటాలను చోరీ చేసిన దొంగలు మిగతా పంటను కూడా ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. టమాటాల చోరీపై హలెబీడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

## మోదీ పర్యటనకు కేసీఆర్‌కు ఆహ్వానం..
# ఈ సారైనా వెళ్తారా..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 6:** ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8వ తేదీన తెలంగాణ పర్యటనకు వస్తున్నారు. వరంగల్ లో రూ. 6,100 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. మోదీ



కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆహ్వానం అందింది. అయితే ఆయన హాజరవుతారా? లేదా? అనే సందిగ్ధత నెలకొంది. 2021 సెప్టెంబర్ వరకు మోదీతో, కేంద్ర ప్రభుత్వంతో కేసీఆర్ సన్నిహితంగా మెలిగారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల కారణంగా బీజేపీ, బీఆర్ఎస్ మధ్య తేడాలు వచ్చాయి. ఇరు పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి వచ్చింది.
ఈ రెండేళ్ల కాలంలో తెలంగాణకు మోదీ పలుమార్లు వచ్చారు. ప్రొటోకాల్ ప్రకారం కేసీఆర్ ను ఆహ్వానించినప్పటికీ ఆయన ఒక్కసారి కూడా హాజరుకాలేదు. అన్ని సందర్భాల్లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రధానికి ఆహ్వానం పలికి, వీడ్కోలు పలికేవారు. అయితే గత కొంత కాలంగా బీజేపీపై కేసీఆర్ విమర్శలు తగ్గించారు. దీంతో, మోదీ పర్యటనకు కేసీఆర్ హాజరవుతారా? అనే అంశంపై రాష్ట్రంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

## వావ్.. ఏమా అందం..
### కళ్యాణి ప్రియదర్శన్ లేటెస్ట్ పిక్స్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6:** హలో సినిమాతో తెలుగు సినిమాలోకి లోకి అడుగు పెట్టింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ ముద్దుగుమ్మ తమిళ మరియు మలయాళ భాషల్లో కూడా నటిస్తుంది. ప్రస్తుతం ఈమెకు తెలుగు లో మంచి అభిమానులను సంపాదించుకుంది. ఎప్పటికప్పుడు తన నయా ఫోటోస్ తన అభిమానులతో పంచుకుంటుంది.





## పూర్ణ అందాలకు కాంపిటీషనే లేదు..
# క్యూట్ లుక్స్‌తో..?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6:** ఢీ జడ్జ్ పూర్ణ గురించి ప్రత్యేకం చెప్పాల్సిన అవసరం లేదు. వివిధ టీవీ షోల్లో జడ్జీలుగా చేస్తూనే అవకాశం ఉన్నప్పుడల్లా అడపాదడపా సినిమాల్లో కూడ కనిపిస్తున్నారు.

గత ఏడాది పూర్ణ దుబాయ్ వ్యాపారవేత్త షానిద్ అసిఫ్ అలీతో వివాహం జరిగింది అని మనకు తెలిసిన విషయమే. తన భర్త అనుమతితో మరల పూర్ణ తన కెరీర్ కొనసాగిస్తున్నారు.

## చూసి ముర్వాలె.....



## రెడ్ డ్రెస్ లో ... అవికా గోర్ నయా ఫోజులు..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6: చిన్నారి పెళ్ళికూతురు ధారావాహిక ద్వారా తెలుగు ప్రజలకు పరిచయమైంది అవికా గోర్. ఆ తరువాత ఉయ్యాల జంపాలా సినిమాతో మంచి హిట్ కొట్టింది ఈ ముద్దగుమ్మ.. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నది ఈ చిన్నది.. ప్రస్తుతం అవికా గోర్ షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియా లో హల్ చల్ చేస్తున్నాయి.



## అందాలతో పోరుగాళ్ల మనసు దోచేస్తోన్న... వయ్యారి భామ నభా నటేష్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6: రవితేజ తో కలిసి డిస్కో రాజా సినిమాలో నటించింది. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర దారుణంగా నిరాశపరిచింది. ఆతర్వాత ఈ అమ్మడు మరో సినిమాలో నటించలేదు.

నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది నభా నటేష్. ఈ సినిమా సక్సెస్ కాకపోయినా అందరి దృష్టిని ఆకర్షించింది ఈ చిన్నది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఇక ఈ అమ్మడి అదృష్టాన్ని మార్చిన సినిమా ఇస్మార్ట్ శంకర్. రామ్ హీరో , డైనమిక్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నభా నటేష్ తన అందంతో ఆకట్టుకుంది.

## తడి అందాలతో.. మురిపిస్తున్న సోనాక్షి సిన్హా..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6:
తడి అందాలతో పోరగాళ్లను మురిపిస్తున్న సోనాక్షి సిన్హా..తాజా పోస్ట్ చేసిన పిక్స్ నెట్టింట్లో హల్ చల్ చేస్తున్నాయి.



## రజనీని కాదని ...తమన్నా.. ఎందుకో?




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6:** 'సూపర్ స్టార్ రజినీకాంత్, మిల్కీ బ్యూటీ తమన్నా కలిసి నటిస్తున్న సినిమా 'జైలర్?'. నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్ట్? చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి తమన్నా హాట్ పోస్టర్? విడుదల చేసి.. ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇప్పుడా పోస్టర్? నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది. అయితే దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సాధారణంగా రజనీకాంత్ సినిమా అనగానే.. సూపర్?స్టార్‌కు సంబంధించిన అప్డేట్స్ కోసం ఎక్కువ ఆసక్తి చూపుతుంటారు ఆయన ఫ్యాన్స్. అలానే ఫస్ట్ సింగిల్ అనగానే మాస్ టైటిల్ సాంగ్ కోసం ఎదురుచూస్తుంటారు.


అందులో ఆయన వేసే తనదైన స్టైల్ మార్క్ సెప్పులు చూడాలని ఆశపడుతుంటారు. కానీ జైలర్ మేకర్స్ మాత్రం ఫస్ట్ సింగిల్? పేరుతో తమన్నా గ్లామర్? సాంగ్?ను రిలీజ్? చేస్తున్నారు.

## “మాకేం తక్కువ అందం లేదా..? ప్రతిభ లేదా..?” మండిపడ్డ మంచు లక్ష్మీ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6:** మోహన్ బాబు కూతురు మంచు లక్ష్మీ సినిమా రంగంలోకి లేదు పెట్టి నటిగా నిర్మాతగా రాణించిన విషయం తెలిసిందే. ఆమె నటిగా పలు సినిమాల్లో చేసి మెప్పించింది. అలాగే నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలలోనూ నటించి మెప్పించింది మంచువరమ్మాయి. పలు టాక్ షోలు, టీవీ షోలు కూడా చేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మంచు లక్ష్మీ చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. తెలుగులోకి రాక ముందు నేను హాలీవుడ్ లో చేశాను. నేను హాలీవుడ్ నటిని అని ఆమె తెలిపారు. తెలుగులో ఇతర బాషల నుంచి వచ్చిన హీరోయిన్స్ ను ఆదరిస్తారు కానీ.. తెలుగు వారిని ఆదరించారు. అని తెలిపింది మంచు లక్ష్మీ . నాకేం కర్మ పట్టిందో నేను ఇక్కడికి వచ్చేశాను.. లేకుండా నా రేంజ్ వేరేలా ఉండేది అని నేను ఇప్పుడు అనుకుంటున్నాను. దేవుడు కరుణిస్తే తిరిగి హాలీవుడ్ కు వెళ్ళిపోతాను.నాకు పెళ్ళై, పాప పుట్టింది కాబట్టి ఇక్కడ ఉన్నా.. ఇప్పుడు పాప పెరిగి పెద్దదవుతుంది. ఇప్పుడు దేవుడు కామన్ అని పిలిస్తే వెంటనే హాలీవుడ్ కు చెక్కేస్తా అని అన్నారు మంచు లక్ష్మీ. తెలుగు ఆడియన్స్ తెలుగు హీరోయిన్ ను ఆదరించకపోవడం పై ఆమె అసహనం వ్యక్తం చేశారు.తెలుగమ్మాయిలు అయిన బిందు మాదవి, నిహారిక, శివానిఎం శివాత్మిక ఎందుకు ఇక్కడ బిజీ హీరోయిన్స్ గా రాణించలేకపోతున్నారు.? వారికి ఏం తక్కువ.? అందం లేదా..? ప్రతిభ లేదా..? అని ప్రశ్నించింది మంచు లక్ష్మీ. ముంబై, కేరళ, తమిళ్, కన్నడ హీరోయిన్స్ మాత్రమే కావలి.. తెలుగు హీరోయిన్స్ మన ఆడియన్స్ కు అక్కర్లేదు అంటూ ఫైర్ అయ్యింది మంచు లక్ష్మీ.



## ట్విట్టర్‌ను ఊపేస్తున్న 'సలార్'..... టాప్ ట్రెండింగ్‌లో ప్రభాస్ మూవీ టీజర్




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6: ప్రపంచ వ్యాప్తంగా రెబెల్ స్టార్ ప్రభాస్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న సమయం వచ్చేసింది. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న 'సలార్ పార్ట్ 1 – సీజ్ ఫైర్' టీజర్ విడుదలయింది. 'కేజీఎఫ్' చిత్రాలను నిర్మించిన హొంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రకటన వెలువడిన వెంటనే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఇయ్యాల ఉదయం 5.12 గంటలకు టీజర్ ను విడుదల చేశారు. అందరూ ఊహించినట్టే ఈ చిత్రంలో భారీ యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయి. 'బాహుబలిని' మించి ప్రభాస్ ను ఎలివేట్ చేసేలా ఈ చిత్రం ఉందనే విషయం టీజర్ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. మరోవైపు 'సలార్' టీజర్ ట్విట్టర్ ను షేక్ చేస్తోంది. టీజర్ ను ట్విట్టర్ లో పోస్ట్ చేసిన వెంటనే వైరల్ అయింది. ట్విట్టర్ ఇండియాలో టాప్ పొజిషన్ ట్రెండ్ అవుతోంది. ప్రభాస్ కూడా టాప్ 2 పొజిషన్ లో ట్రెండ్ అవుతున్నాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 28న తెలుగు, కన్నడ, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.

## పెళ్ళికంటే ముందు శారీరకంగా కలిశాం.. క్రేజీ లవ్ స్టోరీ చెప్పిన విద్యా..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6:** బాలీవుడ్ బ్యూటీ విద్యాబాలన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇండియా వైడ్ గా ఆమెకు, ఆమె సినిమాలకు మంచి క్రేజ్ ఉంది. ఇక విద్యా బాలన్ ప్రధాన పాత్రలో వచ్చిన “ది డర్టీ పిక్చర్ “ సినిమా ఆమెను స్టార్ హిరోయిన్ ను చేసింది. సిల్క్ స్మిత జీవిత కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమా.. దేశవ్యాప్తంగా రిలీజైన అన్నీ భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల వర్షం కురిపించింది. అంతేకాదు.. ఈ సినిమాలో విద్యబాలన్ నటనకు జాతీయ అవార్డు కూడా వరించింది.



ఇక తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విద్యాబాలన్.. తన సినిమా జీవితం, ప్రేమ, పెళ్లి గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఇంటర్వ్యూలో భాగంగా యాంకర్, విద్యాబాలన్ ను తన భర్త, ప్రముఖ నిర్మాత సిద్దార్థ్ రాయ్ కపూర్ తో రిలేషన్ గురించి ప్రశ్నలు అడిగింది. దానికి విద్యా సమాధానం ఇస్తూ.. “నాది సిద్దార్థ్ ది లవ్ ఎట్ ఫస్ట్ సైట్. నిజానికి సిద్దార్థ్ చాలా అందంగా ఉంటాడు. అందుకే మేము ముందుగా శారీరకంగా ఆకర్షితులమయ్యాం. ఆ తరువాత ఒకరోజు సిద్దార్థ్ నాకు ప్రపోజ్ చేశారు.

## సామజవరగమన...
# అల్లు అర్జున్ రివ్యూ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 6:**
ఫన్ ఫుల్ హిట్‌గా... త్రూ అవుట్ వరల్డ్ తెలుగు ఆడియెన్స్ ను ఆకట్టుకుంటున్న సామజవరగమన మూవీని.. తాజాగా అల్లు అర్జున్ చూశారు. చూడడమే కాదు.. తన స్టైల్లో సోషల్ మీడియా హ్యాండిల్ ట్విట్టర్లో ఓ రివ్యూ కూడా ఇచ్చేశారు. తన ఫ్రెండ్ సినిమాను సపోర్ట్ చేస్తూనే.. మరో పక్క ఈ మంచి సినిమాను..ఫన్ ఫుల్ హిట్‌గా త్రూ అవుట్ వరల్డ్ తెలుగు ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటున్న సామజవరగమన మూవీని.. తాజాగా అల్లు అర్జున్ చూశారు. చూడడమే కాదు.. తన స్టైల్లో సోషల్ మీడియా హ్యాండిల్ ట్విట్టర్లో ఓ రివ్యూ కూడా ఇచ్చేశారు. తన ఫ్రెండ్ సినిమాను సపోర్ట్ చేస్తూనే.. మరో పక్క ఈ మంచి సినిమాను.. ఎప్పటిలానే ప్రమోట్ చేసేశారు. ఎస్ ! ఎట్ ప్రజెంట్ తన సినిమా లైనప్స్‌తో.. తన యాక్టివిటీస్‌తో బిజీగా ఉన్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్.. తన బెస్ట్ ఫ్రెండ్ శ్రీవిష్ణు సినిమా సామజవరగమన గురించి ట్వీట్ చేశారు. ఎ ప్రాపర్ తెలుగు ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఆఫ్టర్ ఏ లాంగ్ టైం అంటూ.. తన ట్వీట్లో కోట్ చేశారు బన్నీ.



Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838